మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దినపత్రికకు

తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :113 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 19-09-2024 పేజీలు :4 వెల : 2రూ


## 2024 పాలసీ తీసుకొచ్చిన

# తెలంగాణ సర్కార్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ (%మీవీజు%) పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొందించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ''ఎంఎస్ఎంఈలు ప్రధానంగా 6 అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. భూమి, మూలధన లభ్యత, ముడిపదార్థాల అందుబాటు, శ్రామిక శక్తి కొరత, సాంకేతిక సౌకర్యం లేకపోవడం, మార్కెట్‌లతో అనుసంధానం కాలేకపోవడం వంటి అంశాలు రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేశాం''అని రేవంత్ పేర్కొన్నారు.

**20 శాతం ఎంఎస్ఎంఈలకే..**

రాష్ట్రంలో రానున్న రోజుల్లో నిర్మించతలపెట్టిన ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు రేవంత్ వివరించారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నట్లు చెప్పారు. 10 పార్కులలో 5 ఎంఎస్ఎంఈలు ఉంటాయని.. వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్.

### పార్టీ ఆఫీస్ కూల్చివేతకు ఆదేశాలు.




**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నల్లగొండలోని గులాబీ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. దీంతో మరోసారి అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య కార్యాలయ వివాదం మరింత ముదిరి పాకానపడింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నల్లగొండ పట్టణంలో పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలంటూ స్థానిక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు పలుసార్లు అధికారులకు విజ్ఞప్తులు, వినతి పత్రాలు ఇచ్చారు. 2018లో రెండోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ ఆఫీస్ కోసం హైదరాబాద్ రోడ్డులో ఉన్న రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఆగ్రోస్) కు చెందిన ఎకరం స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎకరానికి మొత్తం నాలుగు లక్షల 84 వేల రూపాయలను బీఆర్ఎస్ రాష్ట్ర శాఖ చెల్లించింది. దీంతో ఆ స్థలాన్ని ప్రభుత్వం బీఆర్ఎస్ నల్లగొండ బీఆర్ఎస్ కు అలాట్ చేసింది.


2లో


## దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ది వ్యాంగుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధి బోయినపల్లిలో నిపిడ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజేబిలిటీస్) ఆడిటోరియంలో మంగళవారం దివ్యాంగుల అభ్యున్న తికి కోసం సహాయ ఉపకరణాల పంపిణీ చేశారు. ఎంపీ ఈటల రాజేందర్‌ముఖ్య అతిథి గా పాల్గొని సంస్థ డైరెక్టర్ రామ్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. జాతీయ, రాష్ట్ర నిధి ద్వారా దివ్యాంగులకు జాబ్ ఆఫర్ లెటర్‌లను, అర్హులైన లబ్ధిదారులకు మొబైల్ ఫోన్లు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి తన తోడ్పాటును అందించటానికి సహాయ సహకారాలందిస్తాన న్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు భానుకా మల్లికార్జున్, కొల్లి నాగేశ్వరరావు, సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరుపై అందరి ఆశలు



**నమస్తే హైదరాబాద్ :** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అక్టోబరులో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పథకాన్ని ప్రారంభించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు సైతం ఇదే నెలలో మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండటంతో అందరి ఆశలు అక్టోబరుపైనే ఉన్నాయి. ఇప్పటికే 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం పేదలు దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలోని పేద, బడుగు వర్గాలకు సొంతింటిని నిర్మించి ఇస్తామని, తెలంగాణ ఉద్యమకారులకు 250చదరపు గజాల స్థలాన్ని, ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. అయితే ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావొస్తుండగా, ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. అక్టోబరు నెలలో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 45రోజుల్లోగా ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తామని జూలై 30న రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భువనగిరిలో ప్రకటించారు. ప్రతీ నియోజకవర్గానికి కనీసం 3,500 ఇళ్లను నిర్మించి పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీంతో మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్లను దక్కించుకోవాలని కొందరు ఆ మేరకు ఎమ్మెల్యేలకు దరఖాస్తు కూడా చేసుకుంటున్నారు. అయితే ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వెలువడగానే మంజూరు చేస్తామని, అప్పటివరకు వేచి ఉండాలని ఎమ్మెల్యేలు హామీ ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో ఉండగా, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాలు పాక్షికంగా ఉన్నాయి. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో 7వేల ఇళ్లవరకు మంజూరు కానున్నాయి.

# ఒకే వేదికపైకి రాజకీయ ప్రత్యర్థులు..



**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పొట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు.ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో


2లో


## డీఎస్పీగా జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చిన బాక్సర్ నిఖత్ జరీన్



**నమస్తే హైదరాబాద్ :** ప్రముఖ మహిళా బాక్సన్ నిఖత్ జరీన్ డీఎస్పీ (స్పెషల్ పోలీస్) జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చింది. బుధవారం డీజీపీ జితేందర్‌కు జాయినింగ్ రిపోర్ట్‌ను అందించింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన నికత్ జరీన్ బాక్సింగ్‌లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిలిచింది. అలాగే, కామన్వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్‌ను, ఏషియన్ గేమ్స్‌లో కాంస్య పతకం గెలిచిన విషయం తెలిసిందే. ఇటీవల ప్యారిస్‌లో ముగిసిన ఒలింపిక్స్ క్రీడల్లో ఆమె పాల్గొన్నారు. నిఖత్ జరీన్‌ను డిఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో డీఎస్పీ (స్పెషల్ పోలీస్)గా నిఖత్ జాయినింగ్ రిపోర్ట్‌ను డీజీపీకి అందించింది. ఈ సందర్భంగా నిఖత్‌కు డీజీపీ జితేందర్‌తో పాటు శాంతిభద్రతల అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ విషయంలో చైనా తర్వాత తెలంగాణనే బెస్ట్:

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణకు భారీగా పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా.. ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం (సెప్టెంబర్ 18న) రోజున హైదరాబాద్ మాదాపూర్ శిల్పకళా వేదికలో నూతన ఎంస్ఎంఈ పాలసీ 2024 ఆవిష్కరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం పాలసీలు కొనసాగించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహా రావు చేసిన కృషిని ఎవరూ మరువలేరని కొనియాడారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే.. నూతన ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చిందని పేర్కొన్నారు.పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని


2లో

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్.. పార్టీ ఆఫీస్ కూల్చివేతకు ఆదేశాలు..

ప్రభుత్వం అలాట్ స్థలంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని నిర్మించింది. పార్టీ అధికారంలో ఉందన్న భావనతో స్థానిక నేతలు పార్టీ భవన నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి అనుమతులు మునిసిపాలిటీ నుంచి తీసుకోకుండానే నిర్మించారు. ఇలా నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఇప్పుడు వివాదం చెలరేగుతుంది. నల్లగొండ పట్టణం నడిబొడ్డున.. అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవనం నిర్మించారని ఆగష్టు నెలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో.. పార్టీ కార్యాలయం ఎలా నిర్మిస్తారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. %దీ=వా% పార్టీ ఆఫీస్ తక్షణమే కూల్చేయాలని.. మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు.ఈ నేపథ్యంలో నల్లగొండ మున్సిపల్ అధికారులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు. దీనిపై అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు.. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో హైకోర్టు బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చింది. ఈ పిటిషన్ పరిశీలించిన హైకోర్టు నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలంటే మున్సిపల్ అధికారులను ఆదేశించింది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు పిటిషనర్ ను ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు ప్రశ్నించింది. లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీని హైకోర్టు ఆదేశించింది. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఒకసారిగా హాట్‌టాపిక్‌గా మారింది. అయితే బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో మరో బెంచిని ఆశ్రయిస్తామని చెబుతున్నారు.

# ఒకే వేదికపైకి రాజకీయ ప్రత్యర్థులు..

కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు. సెప్టెంబర్ 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది. ఆయన తెలుగు వ్యక్తి కావడంతో హైదరాబాదులో ఆ పార్టీ సంస్మరణ సభను ఏర్పాటు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటు సీఎం రేవంత్ రెడ్డిని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరినీ ఆహ్వానించారు. రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. సీతారాం ఏచూరి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కచ్చితంగా హాజరయ్యే అవకాశం ఉంది. ఒకే వేదికపై ఇద్దరు రాజకీయ బద్ధ శత్రువులు కూర్చోనున్నారు. సమావేశం ఏదైనా ఇద్దరు ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది.

# ఆ విషయంలో చైనా తర్వాత తెలంగాణనే బెస్ట్:

వివరించారు. స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు ఉపయోగపడే వివిధ కోర్సులు ప్రవేశపెడుతున్నట్టు పేర్కొన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి దొరుకుతుందని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం లక్ష మంది ఇంజనీర్లు బయటకు వస్తున్నారని.. వాళ్లందరికీ ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా తీర్చిదిద్ది.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పుకొచ్చారు.కరోనా సృష్టించిన విధ్వంసం తర్వాత.. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మార్పులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపారవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో.. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి లాంటిదని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణా రాష్ట్రమే బెస్ట్ డెస్టినేషన్ అని రేవంత్ రెడ్డి వివరించారు. మరోవైపు.. తెలంగాణలో వ్యవసాయ పురోగతి సాధించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అనేదే కాంగ్రెస్ ప్రభుత్వ విధామని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు రూ. 2 లక్షల మేరు రుణాలు మాఫీ చేశామని తెలిపారు. కుటుంబంలో కొందరు వ్యవసాయం మీద ఆధారపడితే.. మిగితావాళ్లు విభిన్న రంగాల్లో ఎదగాలని యువతకు రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పరిశ్రమల అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# మహాలక్ష్మీ పథకం మహిళలకు అండ

## వెంపటి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య,




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 18: మహిళలకు అండగా మహాలక్ష్మీ పథకం ఉంటదని వెంపటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గం నర్సయ్య,గ్రామ మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, అన్నారు.మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బుధవారం మహా లక్ష్మీ గ్యాస్ సిలిండర్ల పథకం ప్రొసీడింగ్ కాపీలను మహిళలకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేర కు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. సంవత్సరానికి సగటున కుటుంబానికి అవసరమయ్యే సిలిండర్లు అందిస్తామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ సంబంధించి సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజులలో జమ చేయడంలో ఏదైనా జాప్యం జరిగితే 1967 లేదా 18004250033కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరేందర్, మాజీ ఎంపిటిసి గుండగాని వీరస్వామి, అబ్బగాని ఎల్లయ్య, చిర్ర శ్రీను, వెంకన్న, రాములు, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మత్తులు చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్

ఘట్కేసర్ సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ రైల్వే వంతెన పనులు జరుగుతుండడంతో, చెత్త చెదరం పేరుకుపోవడంతో జెసిబి సహాయంతో వాహనాలు పోవుటకు క్లీన్ చేపించడం జరిగింది. ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ రైల్వే వంతెన పనులు జరుగుతున్నడం వల్ల రైల్వే గేట్ నెలరోజుల నుండి తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది . దాంతో ద్విచక్ర వాహనదారులకు మరియు కార్లకు వెళ్ళుటకు ఇబ్బందికరంగా ఉండడంతో కల్కి హాస్పెటల్ సైడు రోడ్డును జెసిబి మరియు డోజర్ సహాయంతో లెవెల్ చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మారం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఫారూఖ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆంజనేయులు, శశిధర్, మేకల సునీల్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి



,కాంట్రాక్టర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన యువ నాయకులు ఇమ్మానుయేల్ రాజ్.



సెప్టెంబర్ 18 నమస్తే హైదరాబాద్   తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వరంగల్ కి విచ్చేస్తున్న సందర్భంగా టిపిసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి ఇంద్ర కుమారుడు ఇమ్మానుయేల్ రాజ్ చిన్న పెండ్యాల స్టేజి వద్ద ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.వారి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఉన్నారు. పార్టీ కోసం కృషి చేయాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 18: లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి మాజీ ఎమ్మెల్యే తర్వీందర్ సింగ్ మార్వా మరియు కేంద్ర మంత్రి రవనీత్ బిట్టు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ ల ఆదేశానుసారం ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై ఆందోళనకరమైన ఆమోదయోగ్యం కాని వాక్యలు(రాహుల్ గాంధీ బాజ్ ఆజా నహి తో ఆనే వాలే టైం మే తేరా బి వోహి హాల్ హెూగా జో తేరి దాది కా హాల్ హవా) రాహుల్ గాంధీ ఇలాంటివి మానుకో లేకపోతే రాబోయే కాలంలో మీ నానమ్మకి పట్టిన గతి మీకు కూడా వస్తుంది అని బెదిరిస్తూ మాట్లాడడం అంటే ఇది ఒక నాయకుడిని అవమానించడమే కాకుండా మనం గౌరవించే ప్రజాస్వామ్యం మరియు గౌరవం విలువలపై ప్రత్యక్ష దాడి చేసినట్టే అని అన్నారు. ఇంత దారుణమైన బెదిరింపులు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానీ హెూం మంత్రి అమిత్ షా కానీ ఈ సమస్యను ఖండించేందుకు గాని పరిష్కరించడానికి కానీ ముందుకు




రాకపోవడం ఆందోళనకరం. అత్యున్నత అధికార వర్గాల నుండి ఈ నిశ్శబ్దం మన ప్రజాస్వామ్య సమాజం యొక్క ఆకృతిని బెదిరిస్తూ దేశాన్ని వ్యాప్తి చేయడానికి హింసను పెంపొందించడానికి తర్విందర్ సింగ్ మార్వా మరియు రవనీత్ బిట్టు వంటి వ్యక్తులను ప్రోత్సహించే విధంగా ఉంది అన్నారు. ఈ బెదిరింపులను ఖండిస్తూ తరవీందర్ సింగ్ మార్వా మరియు రవనీత్ బిట్టుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు పెండెం రాంమ్మూర్తి, ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్ , ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి మండల అధ్యక్షులు ఉమేష్, వివిధ గ్రామాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కన్నెబోయిన శ్రీకాంత్, సోహెల్, భరత్, ఎంఎస్ యు ఐ గొట్టిపర్తి గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జమాల్, అన్నారం గ్రామ ఉపాధ్యక్షులు ప్రదీప్, ఈశ్వర్ ,సజీవ్ , స్వరూప్, రంజాన్, సిద్ధు, ఎన్ ఎస్ యు ఐ వెంపటి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జాజుగల్ల సిద్దు, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సాబేర్ అలీ




ఘట్కేసర్ సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న సందీప్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ సాబేర్ అలీ. కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది అంత సందీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సరిత సేన్, వార్డ్ ఆఫీసర్స్ యాదేశ్, బాబు, శ్రీకాంత్, మధు, రాజా రమేష్, రాజేష్, యోగేశ్వర్, సాయికుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి అధికారి అశోక్ రెడ్డితో పీఏసి చైర్మన్ ,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సమావేశం

నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకర్గంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం హైదరాబాద్ హౌజలమండలి హౌకార్యాలయంలో హౌజలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డినిహౌ పీఏసీ చైర్మన్ , శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహౌ నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి,అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలనీహౌహౌగాంధీహౌవిజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేసే విధంగా అధికారులను హౌఆదేశించాలని అన్నారు..దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీహౌ అశోక్ రెడ్డిహౌమాట్లాడుతూ హౌసీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని విడతల వారీగా నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు.



హౌదీనికిహౌ హౌఎమ్మెల్యే గాంధీ ఎండీహౌ అశోక్ రెడ్డిహౌ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.

# విద్యుత్ ప్రమాదం వలన మహిళా మృతి



నాగారం నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 18) కరెంటు షార్ట్ సార్క్యూట్ వలన మంటలు అంటుకొని ఇల్లు కాలి మహిళా చనిపోయిన సంఘటన మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మంకాళి వెంకటమ్మ అనారోగ్యం వలన భర్తకు దూరంగా జీవిస్తుంది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన మ%శీ%టలు అంటుకుని మాంకాళి రాములు భార్య మహంకాళి వెంకటమ్మ(56) ఇంట్లో అనారోగ్యంతో ఉండడంతొ తొందరగా బయటకు రాలేకపోవడంతో అప్పటికే మంటలు ఇల్లు మొత్తం వ్యాపించడం వలన లేవలేని స్థితి లో మంటలు అంటుకొని అక్కడే మంటలో కాలి చనిపోయింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వారికి వివాహం అయింది. వెంకటమ్మ మరణం గ్రామ ప్రజలను శోకసంద్రంలో ముంచింది.

# మహాజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పోచారం సెప్టెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, కొర్రెముల విలేజ్ లో మహాజన్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం గత 12 రోజులుగా నవ రాత్రులు నిర్వహిస్తున్నారు, ఈరోజు మాజీ వార్డు మెంబర్ కోలా ఈశ్వర్ యాదగిరి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. యాదగిరి మాట్లాడుతూ అన్న ప్రసాదం కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉ ందని, బస్తి వాసులకు అసోసియేషన్ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కొర్రెముల విలేజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైండ్ల జంగయ్య, మాజీ వార్డ్ మెంబర్ పర్నాటి బాబు, సీనియర్ నాయకుడు బాల్ పెంటి, దుర్గరాజు, బస్తి పెద్దలు, మహాజన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించనున్న ఎంపీడీవో



నాగారం,నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 18) నేడు గురువారం ఉదయం 10 గంటలకు నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు మండల స్థాయి సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో దారా శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారుల ద్వారా మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల యొక్క ప్రతినిధులతో గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ తయారీ మరియు ప్రచురణకు సంబంధించి అంశం పట్ల సమావేశం నిర్వహించబడును కనుక అందరూ సకాలంలో హాజరై తమ యొక్క సూచనలు సలహాలను అభ్యంతరాలు తెలియపరచాలని ఎంపీడీవో దారా శ్రీనివాస్ అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని బయటపెడతాం.

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు-
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకే పని చేస్తాం పిఏ విజయేందర్ రెడ





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,నల్ల శ్రీరాములు,ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సలహాదారుడు విజయెందర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేసిన అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా. వసూళ్లకు పాల్పడుతున్నారంటూ పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలపై ఆరోపణలు చేస్తున్నారని,అసలు ఆధారాలతో ఏ ఒక్కటీ చూపెట్టిన దాఖలు ఇప్పటివరకు లేవని,ఇసుక దందా,భూకబ్జాలు చేసింది మీరని,మేము ఆధారాలతో నిరూపిస్తామని విజయేందర్ రెడ్డి తెలిపారు . మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆధారాలతో సహా చూపించాలని హెచ్చరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణ,అక్రమ మైనింగ్ పాల్పడితే ఇప్పుడు మా నాయకురాలు ప్రజలపక్షాన నిలబడి వారి ఆదేశాల మేరకు అక్రమ ఇసుకకు,మైనింగ్ కు బ్రేకులు వేశామని,మా నాయకురాలు ప్రజాసేవకే పాటుపడుతుందని,మీలాగా దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదని,ఇప్పటికైనా మా మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుందని,ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుచేస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానికి కూడా మా నాయకురాలు వెనుకాడదని,ఓటమిని జీర్ణించుకోకుండా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మాపై చేస్తున్నారని,సొంత డబ్బులతో కాలువలను తీయించి రైతులకు నీళ్ళందిస్తున్న ఘనత మా నాయకురాలిదని,మీదగ్గర ఆధారాలు ఉంటే రండి మేము చర్చలకు సిద్ధంగాఉన్నామని తెలిపారు,అంతేగానీ ఎలాంటి ఆధారాలు లేకుండా మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడతామని,పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి చేయడంలో మా నాయకురాలు ముందుంటారని,అసెంబ్లీలో పాలకుర్తి నియోజక వర్గం గురించి అసెంబ్లీలో మాట్లాడింది. మా నాయకురాలు అని,ఏనాడైనా మీ నాయకుడు ఒక్కసారైనా మాట్లాడిండా.అది మీరు గమనించాలని హెచ్చరించారు. బి ఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు ఎన్నో ఉన్నాయని అవి కూడా బయటపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండుకృష్ణ, ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,నాయకులు ఓడపెల్లి రవీందర్,మహ్మద్ రసూల్,బోనగిరి యకశ్వామి,దౌపాటి రవి,రాజేందర్,దేవా నాయక్,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# చిందం మల్లమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఒగ్గు కళాకారులు.





దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చిందం అంజయ్య బీరయ్య వారి తల్లి చిందాం మల్లమ్మ గత వారం క్రితం అనారోగ్యంతో మరణించింది. బుధవారం పదవరోజు కావడంతో దశదినకర్మ కు హాజరైన కే వై సి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోరీగే నరసింహ కురుమ. దేవరుప్పుల మండల ఒగ్గు కళాకారుల సంఘం మాజీ అధ్యక్షుడు తుప్పతి వీరస్వామి కురుమ. గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల మల్లేష్ కురుమ. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోని,బిల్లా చంద్రారెడ్డి . ఎండి ఐమాద్. మారాటి సత్తయ్య. బొమ్మరబోయిన కుమార్. చిందం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాట లో లడ్డూ దక్కించుకున్న సిరిపురం పద్మావతిచారి.



నమస్తే హైదరాబాద్ ,శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి గోపినగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత 11 రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో 3 లక్షల16 వేల రూపాయలకు సిరిపురం పద్మావతిచారి కైవసం చేసుకున్నారు.. గణేషుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో చింతకింది సాయి కిరణ్ గౌడ్, చెనోజు సాయిచారి,అందికేరి మహేష్ గౌడ్, సాయియాదవ్ నిర్వహించిన వినాయక నిమర్జన ఉత్సాహనికి ముఖ్య అతిధిలుగా చింతకింది గోవర్ధన్ గౌడ్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చింతకింది ప్రభాకర్ గౌడ్,పవన్ గౌడ్ ,రమేష్,సందీప్ గౌడ్, నవీన్ చారి,రాదాకృష్ణ చారి,గోపి చారి,సుమన్, నవీన్ గౌడ్,,విను ,బాను,బన్నీ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్ కేసర్ నుండి సికింద్రాబాద్ కు మెట్రో డీలక్స్ బస్సులు.

నమస్తే హైదరాబాద్ : .. ఘట్ కేసర్ నుండి సికింద్రాబాద్ వరకు రద్దీ సమయాలలో అధనంగా మెట్రో డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఘట్ కేసర్ బస్టాండ్ నుండి ఉదయం 7:45 నుండి సాయంత్రం 6.30 గంటల వరకు, సికింద్రాబాద్ నుండి ఉదయం 6.40 నుండి సాయంత్రం 5.25 వరకు ప్రతి 30 నిమిషాలకు మెట్రో డీలక్స్ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. ఘట్ కేసర్ నుండి సికింద్రాబాద్ వరకు ప్రతి (08) ఎనిమిది నిమిషాలకు బస్సు ఆర్డినరి బస్ సౌకర్యం ఉందని అధనంగా రద్దీ వేళలలో నడుస్తున్న మెట్రో డీలక్స్ బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన నిర్వహించిన టీచర్ గండిపల్లి రామ తార



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం తండాలో అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పసిపిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత,మొదటి వెయ్యి రోజుల జీవన ప్రయాణం,అనుబంధ పోషకాహారం,పౌష్టికహారం,న్యూట్రి గార్డేన్లు వంటి అంశాలు, మానసిక,శారీరక ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలకు సకాలంలో పోషకహారం,అవసరమైన మందులు అందించాలని తల్లులకు,గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గండిపెల్లి రమాతార,గ్రామ కార్యదర్శి,ఆయమ్మ,పిల్లలు,పిల్లల తల్లిదండ్రులు,గర్భిణీలు పాల్గొన్నారు.

## 1లక్ష 85 వేలకు గణపతి లడ్డును కైవసం చేసుకున్న నాగేందర్ దంపతులు

డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డు అందజేత.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మన 25వ డివిజన్ విహారిక కాలనీ అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నిమర్జన కార్యక్రమంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తొమ్మిది రోజులు స్వామి వారి పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును 1లక్ష 85 వేలకు హరిత నాగేందర్ దక్కించుకున్నారు. ఈ పవిత్రమైన లడ్డును కార్పొరేటర్ గారు,కాలనీ అధ్యక్షకార్యదర్శులు,ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి అందించారు.. ఈ కార్యక్రమంలో విహారిక కాలనీ కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు,పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు..

## మంచి మనసు చాటుకున్న కుమారీ ఆంటీ..



నమస్తే హైదరాబాద్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. తెలంగాణలోని ఖమ్మం, ఏపీలోని విజయవాడ ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. ఈ నేపథ్యంలో ముంపు బాధితులను ఆదుకునేందుకు రెండు ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. అలాగే వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. తాజాగా కుమారి అంటీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. బుధవారం (సెప్టెంబర్ 18) కుమారీ ఆంటీ తన కుమార్తెతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కుమారీ ఆంటీని ఘనంగా సన్మానించారు. ఆమెకు శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. కాగా కొన్ని నెలల క్రితం ట్రాఫిక్ క్లియరెన్స్ లో భాగంగా కుమారీ ఆంటీ ఫుడ్ స్టాల్ ను పోలీసులు తొలగించారు. దీంతో ఆమె హెూటల్ బిజినెస్ బాగా దెబ్బతింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకుని మరీ కుమారీ ఆంటీ ఫుడ్ హెూటల్ ను ఓపెన్ చేయించారు. కుమారి ఆంటీ పూర్తి పేరు దాసరి సాయి కుమారి. హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్ సమీపంలో రోడ్ సైడ్ మీల్స్ బిజినెస్ చేస్తోన్న ఆమె పేరు గత కొన్ని రోజులుగా బాగా వినిపిస్తోంది. 'మీది రూ.1000 అయింది..రెండు లివర్లు ఎక్స్?ట్రా అంటూ కుమారీ ఆంటీ చెప్పిన డైలాగ్స్ సోషల్ మీడియాలో బాగా వైరలైపోయాయి. దీంతో ఆమె ఫుడ్ స్టాల్ ముందు జనం క్యూ కట్టారు. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తి, పోలీసులు రంగ ప్రవేశం చేసి కుమారీ ఆంటీ హెూటల్ ను క్లోజ్ చేయించాల్సి వచ్చింది.

## సంపూర్ణ ప్రోటీన్లు అందించే సోయాబీన్స్..



సోయాబీన్స్.. ఇందులోని పోషకాలు మాంసాహారానికి ప్రత్యామ్నయంగా ఉపయోగపడతాయి. కొంతమంది వీటిని ఇష్టంగా తింటే.. మరికొందరు దీన్ని చూసి పారిపోతారు. కొందరికి సోయాబీన్స్ అంటే మహా ఇష్టం. అయితే మరికొందరు వీటిని చైనీస్ వంటకాల మాదిరి వండడానికి ఇష్టపడతారు. మాంసకృత్తులతో నిండిన ఇది అనేక పోషక ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. శాఖాహారమైనా లేదా మాంసాహారమైనా, సోయాబీన్స్ కలిపి వంట చేయడం వల్ల ఆహారం రుచి మారడమే కాకుండా ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. సోయాబీన్‌లో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ ఇ, ప్రొటీన్, రైబోఫ్లావిన్, కాల్షియం, ఫైబర్, థయామిన్, అమినో యాసిడ్, ఫోలిక్ యాసిడ్ వంటి మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి రక్తపోటును స్థిరంగా ఉంచడం వరకు ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. సోయాబీన్స్ తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..ఎముకల ఆరోగ్యంసోయాబీన్స్‌లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాల నిర్మాణాన్ని బలపరుస్తుంది. కాబట్టి ఈ ఆహారం ముఖ్యంగా మహిళలకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే 30 ఏళ్ల తర్వాత మహిళలు ఎముకల క్షీణత వంటి సమస్యలతో బాధపడుతుంటారు. ఇలాంటి వారు సోయాబీన్స్ తినడం మంచిది.

రక్తపోటును నియంత్రించడం రక్తపోటును నియంత్రించడంలో సోయాబీన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సోయాబీన్ పాలు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. సోయాబీన్‌లో కొన్ని ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఒత్తిడి ఎక్కువగా ఉంటే ప్రొటీన్ ఫుడ్ తినాలని నిపుణులు చెబుతుంటారు. అధిక ప్రోటీన్ ఒత్తిడిని నివారించడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి సోయాబీన్స్ తినడం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.బరువు తగ్గవచ్చు సోయాబీన్‌లో అనేక ప్రయోజనకరమైన పదార్థాలు ఉంటాయి. ఇది సులభంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మాంసాహారానికి దూరంగా ఉండే వారు సోయాబీన్స్ ఉపయోగించి కట్లెట్స్, కబాబ్స్ తయారు చేసుకోవచ్చు. బ్రౌన్ రైస్, బిర్యానీ వంటి వంటకాలు సోయాబీన్స్‌తో కూడా తయారు చేసుకోవచ్చు. సోయాబీన్ కండరాల నిర్మాణానికి కూడా సహాయపడుతుంది.

## కస్టమర్లకు రిలయన్స్ దివాలి గిఫ్ట్..




పండగల సీజన్ ప్రారంభం కావడంతో మార్కెట్ ను అనేక ఆఫర్లు ముంచెత్తుతున్నాయి. వివిధ రకాల తగ్గింపు ధరలతో జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు వివిధ దుకాణాల యజమానులు భారీ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నారు. పండగల షాపింగ్ చేసే వారితోమార్కెట్ కళకళలాడుతోంది. ఈ నేపథ్యంలో రిలయన్స్ జియో తన వినియోగదారులకు దీపావళి ధమాకా ఆఫర్ ను ప్రకటించింది. తన యూజర్లకు ఏడాది పాటు ఉచితంగా జియో ఎయిర్ ఫైబర్ సేవలను, ఏడాది పాటు వార్షిక మొబైల్ రీచార్జిని అందించనుంది. అదనపు ఖర్చు లేకుండా హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం అందిస్తోంది. ఈ ఆఫర్ వ్యవధి సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3 వరకు ఉంటుంది.నిబంధనలు ఇవి..

రిలయన్స్ జియో అందిస్తున్న ఆఫర్ ను పొందటానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఏదైనా రిలయన్స్ డిజిటల్ లేదా మై జీయో స్టోర్ లో రూ.20 వేల కంటే ఎక్కువ కొనుగోలు చేసే వినియోగదారులకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. వీరు ఏడాది పాటు ఉచితంగా ఎయిర్ ఫైబర్ కనెక్షన్ అందుకుంటారు. అలాగే ఇప్పుటికే జియో ఎయిర్ ఫైబర్ వినియోగిస్తున్న వారు రూ. 2,222తో మూడు నెలల దీపావళి ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే ఈ ఆఫర్ కు అర్హులవుతారు. వీరితో పాటు జియో ఫైబర్ వినియోగదారులు కూడా వన్ టైమ్ అడ్వాన్స్ రీఛార్జ్ చేయడం ద్వారా ఈ ప్రయోజనం పొందుతారు.

12 కూపన్లు.. ఆఫర్ లో భాగంగా వినియోగదారులు 2024 నవంబర్ నుంచి 2025 అక్టోబర్ వరకూ ప్రతి నెలా ఒక్క కూపన్ చొప్పున 12 కూపన్లు పొందుతారు. ప్రతి కూపాన్ వినియోగదారుడి యాక్టివ్ జియో ఎయిర్ ఫైబర్ ప్లాన్ విలువతో సరిపోతుంది. రిలయన్స్ డిజిటల్, మైజియో, జియో పాయింట్, జియో మార్ట్ లతో వీటిని రీడిమ్ చేసుకోవచ్చు. ఇందుకోసం వినియోగదారులు దాన్ని స్వీకరించిన 30 రోజులలోపు ఎలక్ట్రానిక్స్‌పై రూ. 15వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయాలి.

ఏడాది మొబైల్ రీచార్జి ఉచితం..

రిలయన్స్ జియో తన ఫైబర్ బ్రాండ్ బ్యాండ్ సర్వీస్ ను మరింత ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా జియో వార్షిక మొబైల్ రీఛార్జ్ ప్లాన్ ఒక ఏడాది పాటు ఉచితంగా అందజేయనుంది. కొత్తగా ఎయిర్ ఫైబర్ ప్లాన్‌కి సైన్ అప్ చేయడం ద్వారా వినియోగదారులు ఈ ఆఫర్ పొందవచ్చు. 365 రోజులు చెల్లుబాటులో ఉండే రూ.3,599 విలువైన వార్షిక మొబైల్ రీఛార్జ్ ప్లాన్‌ను ఉచితంగా అందుకుంటారు.

మరిన్ని సేవలు..

జియో సంస్థ తన మొబైల్ యూజర్ల కోసం ఐయాక్టివేట్ సేవను ప్రారంభించింది. దీని ద్వారా ఇళ్ల నుంచే సిమ్ కార్డ్‌లను యాక్టివేట్ చేసుకునే వీలుంటుంది. అలాగే జియో ఏఐ క్లౌడ్ వెల్ కమ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. దీని ద్వారా యూజర్లకు 100 జీబీ వరకూ ఉచిత క్లౌడ్ స్టోరేజ్ లభిస్తుంది. తమ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, ఇతర డిజిటల్ కంటెంట్‌ను సురక్షితంగా స్టోర్ చేసుకోవచ్చు.

## రిటైర్మెంట్ చేయడం.. యూ టర్న్ తీసుకోవడం..




టీ20 ప్రపంచ కప్ 2024 టైటిల్‌ను భారతదేశానికి అందించిన కెప్టెన్ రోహిత్ శర్మ అదే సమయంలో %ు%20 ఇంటర్నేషనల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇంతలో, బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ముందు, రోహిత్ ఇంటర్వ్యూ వెలువడింది. ఈ క్రమంలో రిటైర్మెంట్ తర్వాత నిర్ణయాన్ని మార్చుకుని, మళ్లీ ఆడటం ప్రారంభించిన ప్రపంచంలోని చాలా మంది క్రికెటర్లను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశాడు. చాలామంది రిటైర్మెంట్‌ను జోక్‌గా మార్చేస్తున్నారని రోహిత్ వాపోయాడు.రోహిత్ శర్మ 14 ఏళ్లుగా భారత టీ20 జట్టులో భాగమైన సంగతి తెలిసిందే. అతను 2007 %ు%20 ప్రపంచ కప్ నుంచి 2024 %ు%20 ప్రపంచ కప్ వరకు భారత జట్టుతో కలిసి ప్రయాణించాడు. రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా కూడా టైటిల్ విజయం తర్వాత టీ20 ఇంటర్నేషనల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవడంపై రోహిత్ ఏం చెప్పాడంటే?

జియో సినిమాతో ప్రత్యేక సంభాషణలో రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "ఈ రోజుల్లో రిటైర్మెంట్ అనేది ప్రపంచ క్రికెట్‌లో ఒక జోక్‌గా మారింది.. క్రికెటర్లు ముందుగా రిటైర్మెంట్ ప్రకటిస్తారు. తర్వాత మళ్లీ మైదానంలోకి వచ్చి మళ్లీ ఆడతారు. మన ఇండియాలో ఎప్పుడూ ఇలా జరగలేదు. అయితే, ఇతర దేశాల ఆటగాళ్లంటే నాకు చాలా అభిమానం. రిటైర్మెంట్ ప్రకటించి యూ-టర్న్ తీసుకుంటున్నారు. అయితే, అసలు ఎందుకు రిటైర్మెంట్ చేస్తున్నారో వారికే తెలియదు. నేను %ు%20కి వీడ్కోలు చెప్పడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు.2024 టీ20 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజయంలో రోహిత్ శర్మ కీలక పాత్ర పోషించాడు. ఈ సమయంలో, రోహిత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 36.71 సగటుతో మొత్తం 257 పరుగులు చేశాడు. రహ్మానుల్లా గుర్బాజ్ తర్వాత, టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. రోహిత్ కెరీర్‌ను పరిశీలిస్తే, అతను భారతదేశం తరపున మొత్తం 159 %ు%20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 140.89 స్ట్రైక్ రేట్‌తో 5 సెంచరీలు, 32 అర్ధ సెంచరీలు సాధించి మొత్తం 4231 పరుగులు చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..